సిద్దిపేట సంగారెడ్డి మెదక్
గురువారం 16-4-2026 పేజీలు : 7



## ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశం పనుల్లో జాప్యం వద్దు**

**నాణ్యతలో రాజీ పడొద్దు**

**అధికారులకు కలెక్టర్ స్పష్టీకరణ**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లాలో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మహిళా

5 లో..

## ప్రభుత్వ భూమిలో అనుమతులు లేని

# ఇటుక బట్టి

- సైదాపూర్ గ్రామ ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 87లో ఇటుక బట్టి వ్యాపార
-ప్రభుత్వ ఆదాయానికి గండి-నిబంధనలు పక్కన'బట్టీ'
- వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి



కొండాపూర్ ప్రజా జ్యోతి : మండలంలోని సైదాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 87లో అక్రమంగా ఇటుకలను తయారు చేసి ప్రభుత్వ భూమిలో వ్యాపారం చేస్తున్నారు. సంబంధిత కార్యాలయలంలోని నాలా పర్మిషన్ తీసుకుని ఇటుక బట్టీలను ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ ఎలాంటి అనుమతులు లేవు.ఇటుక బట్టీల యజమానులు గత సంవత్సరాలుగా 6 ఎకరాల్లో వ్యాపారం చేస్తున్నారు. దానితో పాటు నాలా అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిగా కొనసాగించడం వల్ల ఆ భూస్వామికి...

మిగతా 4లో...




# 45 రోజుల్లోగా 'నిమ్జ్' భూములను స్వాధీనం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, ఏప్రిల్ 15: జహీరాబాద్ పారిశ్రామిక వాడలోని జాతీయ పెట్టుబడి మరియు తయారీ మండలి (నిమ్జ్) పరిధిలో మొదటి దశలో సేకరించిన 3245 ఎకరాల భూమిని 45 రోజులలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ పొజిషన్‌లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ భూమిని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు వెంటనే అప్పగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, నిమ్జ్, టీజీఐఐసీ అధికారులు, ఏఈఓలు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొదటి దశలో 3245 ఎకరాల భూమిని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో...

# పెన్షనర్ల సంక్షేమానికి అండగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### రూ.15 లక్షల భారీ విరాళం అందజేత-రామచంద్రపురం




సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు. రామచంద్రపురంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అభివృద్ధి కోసం మరియు వారి సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం తన సొంత నిధుల నుండి రూ.15 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాశీ, అయోధ్య, మరియు ఢిల్లీ విహారయాత్రను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రారంభించారు. యాత్రకు బయలుదేరుతున్న వృద్ధులకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ, వారి ప్రయాణం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. జీవితాంతం ప్రభుత్వ సేవలో గడిపిన వీరికి ఇలాంటి ఆధ్యాత్మిక యాత్రలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "పెన్షనర్లు అంటే కేవలం పదవీ విరమణ చేసిన వారు కాదు, వారు విజ్ఞానానికి మరియు అనుభవానికి నిలువుటద్దాలు. దశాబ్దాల కాలం పాటు వివిధ శాఖల్లో పని చేసిన మీ అనుభవం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో అవసరం. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మీ విలువైన సలహాలను, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలి" అని కోరారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో వెనకాడబోమని ఆయన హామీ ఇచ్చారు. ఇతర సౌకర్యాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు మరియు రామచంద్రపురం పరిసర ప్రాంతాలకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పెన్షనర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేసిన ఈ ఆర్థిక సాయం పట్ల పెన్షనర్ల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోటోషూట్‌కే " ఆరైవ్ అలైవ్" పరిమితమైన కార్యక్రమం

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "అరేయ్ అలైవ్"పోలీస్ అవగాహన కార్యక్రమం లక్ష్యాన్ని కొండాపూర్ లో పూర్తిగా కోల్పోయి, కేవలం ఫోటోషూట్‌కే పరిమితమైందని స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచాల్సిన ఈ కార్యక్రమంలో, సరైన సూచనలు, చర్చలు లేకుండా కేవలం అధికారిక ఫోటోలు తీసుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎటువంటి ఉపయోగకరమైన సమాచారం అందలేదని వారు అంటున్నారు. యువతకు మార్గనిర్దేశం చేయాల్సిన ఈ కార్యక్రమం, నిజమైన ఉద్దేశ్యాన్ని నెరవేర్చలేకపోయిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు కేవలం ప్రచారానికి మాత్రమే కాకుండా, ప్రజలకు




ఉపయోగపడేలా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం,పోలీస్ శాఖ ఈ అంశంపై స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిజంగా ఫలితాలిచ్చేలా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిలో అనుమతులు లేని ఇటుక బట్టి

### – సైదాపూర్ గ్రామ ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 87లో ఇటుక బట్టి వ్యాపారం

### -ప్రభుత్వ ఆదాయానికి గండి-నిబంధనలు పక్కన'బట్టీ'- వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి





**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

మండలంలోని సైదాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 87లో అక్రమంగా ఇటుకలను తయారు చేసి ప్రభుత్వ భూమిలో వ్యాపారం చేస్తున్నారు. సంబంధిత కార్యాలయలంలోని నాలా పర్మిషన్ తీసుకుని ఇటుక బట్టీలను ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ ఎలాంటి అనుమతులు లేవు. ఇటుక బట్టీల యజమానులు గత సంవత్సరాలుగా 6 ఎకరాల్లో వ్యాపారం చేస్తున్నారు. దానితో పాటు నాలా అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిగా కొనసాగించడం వల్ల ఆ భూస్వామికి రైతు బంధు డబ్బులు ఖాతాలో జమ అవుతున్నాయి . వ్యాపారం కొనసాగుతున్న భూమికి వ్యవసాయం భూమి అంటూ ఎలా డబ్బులు ఇచ్చారని వ్యవసాయ అధికారులను పలువురు ప్రశ్నిస్తున్నారు. **సంబంధిత అధికారులుఅక్రమఇటుకబట్టిపైచర్యలు తీసుకోవాలి:**అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు. వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించిన ప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇవేవీ అనుమతులు లేకుండా సర్వే నెంబర్ 87 ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇటుక బట్టి వ్యాపారం చేస్తున్న వారిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. **కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**





# చైతన్యం 'చౌరస్తా' దాటదా

### హెల్మెట్ లేదు.. బాధ్యత అసలే లేదు

**నర్సాపూర్, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలు గాలికొదిలేస్తున్నారు. ఒకవైపు పోలీస్ శాఖ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా.. కొందరు వాహనదారులు మాత్రం అవేమీ పట్టనట్లు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. బుధవారం సాయంత్రం చౌరస్తా వాహనాలతో కిక్కిరిసి ఉన్న సమయంలోనూ, ఇద్దరు వ్యక్తులు దర్జాగా సెల్ఫోన్లలో ముచ్చటిస్తూ నిబంధనలను అతిక్రమించడం గమనార్హం. కనీసం హెల్మెట్ ధరించకుండా, ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా.. ఇష్టారాజ్యంగా ప్రవర్తించిన తీరు అక్కడివారినీ ఆశ్చర్యానికి గురి చేసింది. పోలీసులు కేవలం అవగాహన సదస్సులకే పరిమితం కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీగా చలాన్లు విధిస్తేనే మార్పు వస్తుందని పట్టణ ప్రజలు డిమాండ్ చేసారు.




# నేడు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక (99-రోజుల కార్యాచరణ ప్రణాళిక)" మండల సభ

### ఎంపీడీవో వేణుగోపాల్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**కొండాపూర్ మండల కేంద్రంలో నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన కార్యక్రమం "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక (99-రోజుల కార్యాచరణ ప్రణాళిక)"లో భాగంగా, మండల సభ 10.00 గంటలకు రైతు వేదిక కొండాపూర్ నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వేణుగోపాల్ ఓ ప్రకటనలో అన్నారు. ఈ సమావేశానికి మండల సభ కు మండలములోని సర్పంచ్ లు, ఉప సర్పంచ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొంటారని తెలిపారు.

# త్రాగునీటి సమస్య రాకుండ ముందస్తు మరమ్మతులు

### గ్రామాభివృద్ధి పనులు వేగవంతం

### గంగారం సర్పంచ్ సరిత అశోక్

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో,నిత్యం అభివృద్ధి పనులలో చురుకుగా ముందుండే సర్పంచ్ సరిత అశోక్ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాలనే సంకల్పంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి వేగంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు వాటర్ పైప్‌లైన్ పనులను ప్రాధాన్యతగా తీసుకుని గ్రామ అభివృద్ధికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి కీలక రంగాల్లో పనులు వేగవంతం చేశారు. ఈ కార్యక్రమాల అమలులో గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసి గ్రామాన్ని శుభ్రంగా,ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ సరిత అశోక్ పిలుపునిచ్చారు. ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహిస్తూ,ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే తమ ధ్యేయమని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.



# డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:**

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నారాయణ తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ నోటిఫికేషన్ విడుదలైనట్లు ఆయన పేర్కొన్నారు.కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీజెడ్‌సీ, బీఎస్సీ, బీజెడ్‌సీఎస్, ఎంపీసీ, ఎంపీసీఎస్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనంగా, ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా బీఎస్సీ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ అనే ఏ.ఈ.డీ.పీ కోర్సును ప్రారంభించినట్లు వెల్లడించారు.ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తూ, మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కోరారు.




# అరైవ్ అలైవ్' - రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**రామచంద్రపురం:**

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా పటాన్‌చెరు మండలం నందిగామలో బుధవారం 'అరైవ్ అలైవ్' పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ పారితోష్ పంకజ్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు. వాహనదారులు తమ ప్రాణాలను పణంగా పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.అతివేగం ప్రమాదకారి అని, నిర్ణీత వేగ పరిమితిలో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ 'అరైవ్ అలైవ్' కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.




# 18 నుండి బి.ఎల్.ఏ, బి.ఎల్.ఓల ద్వారా ఎస్.ఐ.ఆర్ పరిశీలన

## 17న అవగాహన సదస్సు

### -- నాయబ్ తహశీల్దార్ రాజు పాటిల్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:**

ఈ నెల 18వ తేదీ నుండి బి.ఎల్.ఏ (బూత్ లెవల్ ఏజెంట్) మరియు బి.ఎల్.ఓ (బూత్ లెవల్ ఆఫీసర్)లు సంయుక్తంగా ఎస్.ఐ.ఆర్ పరిశీలన నిర్వహించనున్నట్లు నాయబ్ తహశీల్దార్ రాజు పాటిల్ తెలిపారు.బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పట్టణంలో ఇప్పటికే బి.ఎల్.ఓలు చేపట్టిన ఎస్.ఐ.ఆర్ పరిశీలన సుమారు 70 శాతం పూర్తయ్యిందన్నారు. మిగిలిన ప్రక్రియను వేగవంతం చేయడానికి 18వ తేదీ నుండి రాజకీయ పార్టీలకు చెందిన బి.ఎల్.ఏలతో కలిసి బి.ఎల్.ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాను పరిశీలిస్తారని చెప్పారు. ఈ నెల 17వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బి.ఎల్.ఏ, బి.ఎల్.ఓల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడానికి పట్టణ ప్రజలు సహకరించాలని, అవసరమైన సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# జాతరలో నాటక పాత్రధారుల ఆదర్శం
# దేవాలయ నిర్మాణానికి రూ.60,000 విరాళం

**రాయికోడ్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో గల భద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవం సందర్భంగా నిర్వహించిన "పెద్దరాజు--పెద్దమ్మ" నాటకం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది.ఈ నాటకంలో పాల్గొన్న పాత్రధారులకు కట్నకానుకల రూపంలో సుమారు రూ. 60,000 (అరవై వేలు) అందాయి.ఈ మొత్తాన్ని వ్యక్తిగతంగా వినియోగించుకోకుండా నాటక పాత్రధారులు అందరూ కలిసి వారు సమక్షంలో చర్చించి,ఒక మంచి కార్యానికి వినియోగించాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో ఆ మొత్తాన్ని గ్రామంలోని పోచమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు.నాటక బృందం చూపిన ఈ సేవాభావాన్ని గ్రామ పెద్దలు,ప్రజలు అభినందించారు. దైవకార్యానికి సహకరించిన పాత్రధారులకు గ్రామ పెద్దలు మరియు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఏప్రిల్ 15:**

హంగిర్గ (కె) గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.గ్రామానికి చెందిన అవుటి భవాని, అంబాదస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నూతన గృహంలో ఆ కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ షారుఖాన్, మాజీ సర్పంచ్ మనోహర్, హంగిర్గ (కె) సర్పంచ్ శాంత్ కుమార్, ఉప సర్పంచ్ భాస్కర్ ముదిరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మధ్యాహ్నం ఎర్ర టెండల్లో చిన్నపిల్లలతో 3 గంటల ర్యాలీ

**బడికి పంపేది చదువుకోడానికి కానీ, రోడ్లపై ప్రదర్శనలకు కాదు**

**పోలీస్ శాఖపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం**




**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

ఒకవైపు ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలలను ఉదయం పూట నిర్వహిస్తుండగా, మరోవైపు పోలీస్ శాఖ మాత్రం చిన్నపిల్లలను ఓ పాఠశాల నుండి మధ్యాహ్నపు ఎండలో రోడ్లపై ర్యాలీకి తీసుకువచ్చిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."పిల్లలను బడికి పంపేది చదువుకోడానికి కానీ, రోడ్లపై ప్రదర్శనలకు కాదు" అని వారు స్పష్టంగా పేర్కొన్నారు.అవసరమైతే ఇలాంటి అవగాహన కార్యక్రమాలను పాఠశాల ప్రాంగణంలో లేదా తరగతి గదుల్లో నిర్వహించాలని వారు సూచించారు.ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచాల్సిన ఈ కార్యక్రమంలో సరైన మార్గనిర్దేశం, చర్యలు లేకుండా కేవలం అధికారిక ఫోటోలు తీసుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉపయోగకరమైన సమాచారం అందలేదని వారు అంటున్నారు.యువతకు దిశానిర్దేశం చేయాల్సిన ఈ కార్యక్రమం, తన అసలు ఉద్దేశ్యాన్ని నెరవేర్చలేకపోయిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు ప్రచారానికి మాత్రమే కాకుండా, ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ శాఖ ఈ అంశంపై స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఫలప్రదంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలు కోరుతున్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై అధికారులు, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన మందుల నిల్వలు, పారిశుధ్యం, ఆధునిక వైద్య పరికరాల లభ్యతపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకంతో వస్తారని, వైద్యులు సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. హెచ్‌డీఎస్ నిధులను ఆసుపత్రి అభివృద్ధి, అత్యవసర సేవల కోసం నిబంధనల ప్రకారం వినియోగించాలని ఆదేశించారు. హెచ్.పి.వి టీకాపై అవగాహన కల్పించారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్.పి.వి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్ కీలకమని తెలిపారు. 9 నుండి 14 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు ఈ టీకా ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. అర్హులైన ప్రతి బాలికకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం టీకా అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్, డీఎస్పీ వెంకట్ రెడ్డి, వైద్యులు, కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

**- మున్సిపల్ అత్యవసర సమావేశంలో కీలక నిర్ణయాలు**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:**
వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ నాగేష్ షెట్కార్ అధికారులకు ఆదేశించారు. బుధవారం చైర్మన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వేసవి కాలంలో నీటి కొరత లేకుండా చూడటం ముఖ్యమని పేర్కొన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు వేయడం, పాత బోర్లకు మరమ్మతులు చేయడం, నీటి సరఫరా నిరంతరంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కాలనీల్లో శుభ్రత నిర్వహణతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం, వేడి తాకిడిని నివారించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె.జగ్జీవన్, 15 వార్డుల మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశం పనుల్లో జాప్యం వద్దు**


**నాణ్యతలో రాజీ పడొద్దు: అధికారులకు కలెక్టర్ స్పష్టీకరణ**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సంగారెడ్డి జిల్లాలో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో చేపట్టిన స్కూల్ కాంపౌండ్ వాల్స్ , పాఠశాలల మరుగుదొడ్లు, జీపీ బిల్డింగ్స్, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులు నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న పనుల ప్రగతి సంతృప్తికరంగా లేని చోట వెంటనే చర్యలు తీసుకోవాలని, పనుల్లో ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు . ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా వాతావరణం కల్పించాలని అన్నారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, ఈ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, పనుల నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ విభాగాల పనుల ప్రగతిపై వివరాలు సమర్పించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, పీడీ డిఆర్డిఏ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్మాత రేణుక ఎల్లమ్మ ప్రథమ వార్షికోత్సవం వేడుకలు


**కౌడిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**



**కల్హేర్. 15.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్లోని రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 20న (సోమవారం) ఘనంగా నిర్వహించనున్నట్లు కౌండిన్య గౌడ సంఘం నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఉదయం పుణ్యాహవచనం, మంటప స్థాపన, హోమాలతో పాటు జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం జరగనుంది. భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న అమ్మవారి ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని గౌడ సంఘం వారు తెలుపుతున్నారు.

# గేదాలకు ఎక్స్‌పైర్డ్ గ్లూకోస్

**దవాఖాన సిబ్బంది నిర్లక్ష్యంపై రైతు ఆగ్రహం**






**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:**
చండి గ్రామానికి చెందిన రైతు నర్సింగ్ ఆంజనేయులు శివ్వంపేట మండల కేంద్రంలోని పశువైద్య దవాఖాన సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గేదల ఆరోగ్య సమస్యల కోసం దవాఖానను సంప్రదించగా, అక్కడి సిబ్బంది సుమారు ఐదు నెలల క్రితమే గడువు ముగిసిన (ఎక్స్‌పైర్డ్) గ్లూకోస్‌ను బాటిల్స్ వచ్చారు అని. అంతేకాకుండా దవాఖానలో మరిన్ని ఎక్స్‌పైర్డ్ మందులు నిల్వలో ఉన్నాయని, వాటి వినియోగంపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతు తెలిపారు. ఈ విషయంపై సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా స్పందించినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల ఆరోగ్యానికి సంబంధించిన కీలక సేవలు అందించే దవాఖానలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగించే విషయం అని గ్రామస్థులు పేర్కొన్నారు. ఎక్స్‌పైర్డ్ మందుల వినియోగం వల్ల పశువుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వారు అన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దవాఖానలో నిల్వలో ఉన్న మందులను తనిఖీ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, పశువైద్య సేవలను మెరుగుపరచి రైతులకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలకు నగదు మనీ ప్రైస్ అందజేత



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:** శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు నిర్వాహకులు నగదు ప్రైజ్ మనీని అందజేశారు,మొదటి బహుమతి రూ. 1500,రెండో బహుమతి రూ. 1000,మూడో బహుమతి రూ. 500గా ప్రకటించారు. నగదు అందజేశారు,ఈ టోర్నమెంట్‌కు నగదు సహాయం అందించినవారిలో పల్లె సాయిలు, బేవర్ మైసయ్య ఉన్నారు. అలాగే వాలీబాల్ సామగ్రి అందించిన నాయిని వేమారెడ్డికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నవీన్,బొల్లు శ్రీనివాస్ తో పాటు వారి మిత్రబృందం కష్టపడి పని చేసిందని స్థానికులు అభినందించారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**-ఎస్సై పోచయ్య**

**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 15):**రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రేగోడు ఎస్సై పోచయ్య అన్నారు .రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన రేగోడు లోని గాంధీ విగ్రహం వద్ద వాహనదారులతో



సమావేశం నిర్వహించారు.రోడ్డు భద్రతా వారో త్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పి స్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.

# 45 రోజుల్లోగా 'నిమ్జ్' భూములను స్వాధీనం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్** :సంగారెడ్డి, ఏప్రిల్ 15: జహీరాబాద్ పారిశ్రామిక వాడలోని జాతీయ పెట్టుబడి మరియు తయారీ మండలి (నిమ్జ్) పరిధిలో మొదటి దశలో సేకరించిన 3245




ఎకరాల భూమిని 45 రోజులలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ పొజిషన్‌లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ భూమిని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు వెంటనే అప్పగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, నిమ్జ్, టీజీఐఐసీ అధికారులు, ఏఈఓలు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొదటి దశలో 3245 ఎకరాల భూమిని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్--× పరిధిలో మిగిలి ఉన్న ఎల్గోయి, సిద్ధాపూర్, చిలేపల్లి, ముంగి, రుక్మాపూర్, హద్నూర్ గ్రామాల్లోభూములు స్వాధీనపర్చుకోవడానికి సర్వే నిర్వహణ కోసం ప్రత్యేకంగా 6 బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి బృందంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ప్రతిరోజు సమీక్ష ద్వారా పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.ఫెన్సింగ్ క్లియరెన్స్, రోడ్ల విస్తరణ పనులను సమగ్రంగా చేపట్టాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల కోత సమయాన్ని పరిగణనలోకి తీసుకుని పంటలు పూర్తయ్యిన వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ఫెన్సింగ్ తొలగించే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. అలాగే చెట్లు, పొదలు, రాళ్లు వంటి అవరోధాలను పూర్తిగా తొలగించి, భూమిని సమానంగా లెవెలింగ్ చేసే పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్ల లొకేషన్‌ను వెంటనే ఖరారు చేసి, విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు , కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ విట్టల్ , జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా , జహీరాబాద్ డి ఎస్ పి సైదులు నాయక్ నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్, వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుమ్మరి, కమ్మరి, వడ్రంగి చేతివృత్తుల ఇతిహాసం

# పరంబర కథ కుల వృత్తుల నమ్ముకుని జీవి స్తున్నారు చాలా కుటుంబాలు

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చేయూత పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-60 సంవత్సరాల నిండిన వారికి ప్రత్యేక పెన్షన్ పథకం అందించాలి**

**కల్వ ర్. 15.ఏప్రిల్. ప్రజా జ్యోతి :** భారతదేశం.పలు వృత్తులకు సాంప్రదాయాలకు కళలకు నిలయమై ఉన్న గొప్ప పౌరాణిక చరిత్ర కలిగిన దేశం ఇటువంటి దేశంలో మట్టిలతో రాళ్లతో కర్రలతో రకరకాల భంగిమలతో చూపులకు కనుచూపు మరల మరలించకుండా చూసే దివ్యమైన రూపాలను చెక్కి నైపుణ్యం కలిగిన నిపుణులు భారతదేశము కలిగి ఉంది అట్టి వారి యొక్క నైపుణ్యాన్ని అతనికి యుగం ద్వారా కనుమరుగవుతున్నది



అందులో కొందరు **కమ్మరి కుమ్మరి వడ్రంగి కంసాలి. ఆవుసలి. రకరకాల చేతి** వృత్తులను కలిగి ఉన్న వృత్తుల వారు ఉన్నారు అట్టివారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వారి యొక్క కళలను కనుమరుగ్గా కాకముందే గుర్తించి వారికి అభివృద్ధి పథంలో తేగలరని కోరుచున్నారు.పల్లె ప్రాంతంలోని ఒక చిన్న గ్రామంలో, శతాబ్దాల క్రితం, మట్టిని తన చేతులతో పిసుకుని కుండలు రూపొందించే కుమ్మరి అనే మహిళ ఉండేది. "కుంభకార" అనే సంస్కృత పదం నుంచి వచ్చిన ఆమె కులవృత్తి, గ్రామస్థుల రోజువారీ జీవితానికి అంకితమైంది – వెన్నని నిల్వ చేసే మట్టి పాత్రలు, దీపాలు, దైవ కార్యాలకు అవసరమైన ఇడలు. శ్రీకృష్ణుడి చిన్నప్పుడు వాడిన కుండలు కూడా కుమ్మరుల చేతుల్లోనే రూపొందాయని ఇతిహాసం చెబుతుంది. శాలివాహనుడు కూడా కుమ్మరి కుమార్తెగా జన్మించి, తన కులసహచరుల సహాయంతో సామ్రాజ్యాన్ని స్థాపించినట్టు సంప్రదాయం ప్రచారంలో ఉంది.ఆమె పక్కనే కమ్మరి అనే ఇనుముకారుడు ఉండేవాడు. విశ్వకర్మల పంచవృత్తుల్లో మొదటిది అయిన అతని పని, ఇనుమును కరిగించి కొలిమిపై కొడవళ్ళు, నాగళ్ళు, పనిముట్లు తీర్చిదిద్దడం. రైతుల పొలాల్లో ఎద్దుల బండ్లు, వ్యవసాయ సామాన్లు అతని చేతుల్లోనే జీవించేవి. గ్రామ పండుగల్లో అతని తీర్చిన గునపాలు దూసుకెళ్తూ, సమాజానికి మూలస్తంభంగా నిలిచాయి.కొంత దూరంలో వడ్రంగి అనే కలపతో పని చేసే కుస్తి వృత్తికారుడు ఉండేవాడు. కలపు మెట్లతో ఇంటి తలుపులు, కిటికీలు, మంచాలు, డైనింగ్ టేబుల్లు తయారుచేసేవాడు. విశ్వబ్రాహ్మణుల కులవృత్తిగా ప్రారంభమైనది గ్రామీణ గృహాలను అలంకరించింది. ఈ ముగ్గురూ కలిసి గ్రామాన్ని సమృద్ధి చేశారు – కుమ్మరి కుండలు ఆహారాన్ని కాపాడతాయి, కమ్మరి సామాన్లు పంటలు పండించేవి, వడ్రంగి ఇల్లులు నిర్మించేవాడు. **కానీ కాలం మారింది:** ట్రాక్టర్లు, ప్లాస్టిక్ పాత్రలు, రెడీమేడ్ ఫర్నిచర్ వచ్చాక వీరి చేతివృత్తులు కుంటుపడ్డాయి. కుమ్మరి మట్టి పిసుకుని కూర్చుని పగలు కనిపెట్టలేక, కమ్మరి కొలిమి ముందు దీనస్వరాలు వింటూ, వడ్రంగి ఆలస్యం భయంతో రెడీమేడ్‌లకు ఒడ్డిపడ్డాడు. యాంత్రీకరణ, పారిశ్రామికీకరణలతో వీరి జీవనోపాధి కష్టమైంది. అయినా, వారి నైపుణ్యం భారతీయ సంస్కృతి ఆత్మగా జీవించి, పరంబరలకు ప్రేరణగాకుమ్మరి (మట్టిపాత్రలు తయారు చేసేవారు), కమ్మరి (పనిముట్లు, వ్యవసాయ యంత్రాలు తయారు చేసేవారు), వడ్రంగి (పడవలు, తలుపులు, కిటికీలు తయారు చేసేవారు) వంటి సాంప్రదాయ కులవృత్తుల వారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. వీరి వృత్తి లాభాలు ప్రధానంగా స్థానిక సమాజంలో అవసరమైన ఉత్పత్తులను సృష్టించి, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనను అందించడం. ఉదాహరణకు, కుమ్మరుల కుండలు, రంజనాలు రోజువారీ జీవనానికి, కమ్మరి పనిముట్లు వ్యవసాయానికి, వడ్రంగి నిర్మాణాలు గ్రామీణ మౌలిక సదుపాయాలకు బాటలు వేశాయి.అయితే, ఆధునిక ప్లాస్టిక్, సిమెంట్, రెడీమేడ్ వస్తువుల వ్యాప్తి, పెరిగిన ధరలు, మార్కెట్‌లో డిమాండ్ తగ్గడంతో వీరు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. కుండలకు గిరాకీ లేకపోవటం, కొవిడ్‌లో విక్రయ నష్టాలు, దారిద్ర్యం, వలసలు, రుణాలు వంటివి వారి జీవితాలను కష్టతరం చేశాయి. దీంతో చాలామంది తమ సాంప్రదాయ వృత్తిని వదిలి కూలీలుగా మారారు.ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన వంటి పథకాల ద్వారా రూ.15,000 ఉచిత సాయం, తక్కువ



వడ్డీ రుణాలు (రూ.1-2 లక్షలు), నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సహాయం అందిస్తూ వీరి పునరుజ్జీవనానికి కృషి చేస్తోంది. ఇది వారి కష్టాలకు ఒక చిన్న వృత్తాంతంగా మారుతోంది, ఆర్థిక సాధికారతను పెంచుతూ గ్రామీణ స్వయం సమృద్ధికిదోహదపడుతుంది. నిలిచింది.కుమ్మరి (మట్టిపాత్రలు తయారు చేసేవారు), కమ్మరి (పనిముట్లు, వ్యవసాయ యంత్రాలు తయారు చేసేవారు), వడ్రంగి (పడవలు, తలుపులు, కిటికీలు తయారు చేసేవారు) వంటి సాంప్రదాయ కులవృత్తుల వారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. వీరి వృత్తి లాభాలు ప్రధానంగా స్థానిక సమాజంలో అవసరమైన ఉత్పత్తులను సృష్టించి, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనను అందించడం. ఉదాహరణకు, కుమ్మరుల కుండలు, రంజనాలు రోజువారీ జీవనానికి, కమ్మరి పనిముట్లు వ్యవసాయానికి, వడ్రంగి నిర్మాణాలు గ్రామీణ మౌలిక సదుపాయాలకు బాటలు వేశాయి.అయితే, ఆధునిక ప్లాస్టిక్, సిమెంట్, రెడీమేడ్ వస్తువుల వ్యాప్తి, పెరిగిన ధరలు, మార్కెట్‌లో డిమాండ్ తగ్గడంతో వీరు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. కుండలకు గిరాకీ లేకపోవటం, కొవిడ్‌లో విక్రయ నష్టాలు, దారిద్ర్యం, వలసలు, రుణాలు వంటివి వారి జీవితాలను కష్టతరం చేశాయి. దీంతో చాలామంది తమ సాంప్రదాయ వృత్తిని వదిలి కూలీలుగా మారారు.ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన వంటి పథకాల ద్వారా రూ.15,000 ఉచిత సాయం, తక్కువ వడ్డీ రుణాలు (రూ.1-2 లక్షలు), నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సహాయం అందిస్తూ వీరి పునరుజ్జీవనానికి కృషి చేస్తోంది. ఇది వారి కష్టాలకు ఒక చిన్న వృత్తాంతంగా మారుతోంది, ఆర్థిక సాధికారతను పెంచుతూ గ్రామీణ స్వయం సమృద్ధికి దోహదపడుతుంది.**వడ్రంగి వృత్తి:** క్లుప్త వివరణవృత్తులు:వడ్రంగులు (కార్పెంటర్లు) చెక్కతో తలుపులు, కిటికీలు, మంచాలు, డైనింగ్ టేబులు, నాగలి, వ్యవసాయ సామగ్రి, ఇంటి అలంకరణలు తయారు చేస్తారు. విశ్వకర్మ పంచవృత్తుల్లో రెండవది, గ్రామీణ నిర్మాణాలకు కీలకం.లాభాలు:స్థానిక సమాజానికి అవసరమైన వస్తువుల సృష్టి, స్వయం ఉపాధి.సాంప్రదాయ నైపుణ్యాలు (వేదకాలం నుంచి ఉన్నాయి), జీవిత చరిత్ర (క్లుప్తంగా):ప్రాచీనకాలంలో దేవాల యాలు, రథాలు తయారు చేసేవారు. ఇప్పుడు ఆధునిక సవా ల్లతో వృత్తి అంతరించుతోంది. అనంతపురం వంటి ప్రాంతాల్లో ముస్లింలు కూడా ఈ పని చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు (విశ్వకర్మ యోజన) ద్వారా పునరుజ్జీవన అవకాశం.వడ్రంగి వృత్తికి ఆధునిక టూల్స్వడ్రంగి (కార్పెంటరీ) వృత్తి ఆధునికీ కరణకు కీలకమైన టూల్స్‌తో వేగం, ఖచ్చితత్వం పెరుగుతు న్నాయి. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా రూ.15,000 విలువైన టూల్ కిట్‌లు అందిస్తారు.ప్రధాన ఆధునిక టూల్స్:ఎండ్ మిల్స్ రకాలు (సీంక్ లో): ఎండ్ మిల్స్: కటింగ్, డ్రిల్లింగ్.బాల్ నోజ్: 3ఙ చెక్కడం.ఎ-బిట్: ఫాంట్లు, లైన్లు.ఈ టూల్స్‌తో వడ్రంగులు రెడీమేడ్ పోటీకి పోరాడి, కస్టమ్ డిజైన్ల మార్కెట్ (ఫర్నిచర్, ఎక్స్‌పోర్ట్) పెంచుకోవచ్చు. సాంప్రదాయ పనిముట్లు (సుత్తి, ఉలి)తో కలిపి ఉపయోగించడం ఉత్తమం. చేతివృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారికి తగిన శిక్షణ సహాయ సహకారాలు అందించి వారి యొక్క కులవృత్తిని కోల్పోక ముందే వారిని ఆదుకొని భావితరాలకు వారి యొక్క నైపుణ్యాన్ని అందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారికి ఆదరించి సహజసిద్ధమైన వస్తువులను కొని వారి వృత్తులకు న్యాయం అందించగలరని ప్రతి ఒక్కరూ వారికి సహాయ సహకారాలతో వారి అభివృద్ధికి తోడుపడడానికి ముందుకు రాగలరని వక్తలు నిపుణులు కోరుచున్నారు.

# రోడ్డు నియమాలపై అవగాహన ర్యాలీ



**కేసముద్రం,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**
కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డుభద్రతపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తులో వారు బాధ్యతాయుత పౌరులుగా మారడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని వంటి ముఖ్యమైన నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు మీద నడిచే వారు, వాహనదారులు ఇద్దరూ పరస్పరం జాగ్రత్తగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి..

### జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి



**కేసముద్రం, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**
బుధవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కొండేటి విజయ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం అయినది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగ విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు అరకొర వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ పేరుతోషకాలు కాకుండా ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నెలకు రూ.18 వేల రూపాయలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో దయ్యాల పుష్ప,గద్దల కోమల, పుష్ప,అలువల దేవేంద్ర, సునీత,జ్యోతి, సీనమ్మ, నాగమణి, స్పందన, సువార్త,పద్మ, సుభద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహా భోగ్ కార్యక్రమం

**మరిపెడ,ఏప్రిల్15(ప్రజాజ్యోతి)**
మాకుల జాతర సందర్భంగా లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మహా భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతి గురువులు,సప్త భవానీ మాతల చిత్రపటాలను ప్రదర్శించి,పూలదండలతో అలంకరించారు.భావసంగ్ మహారాజా మరియు మ్యారమా భవానీ క్షేత్ర మాకుల జాతర, మాజీదేవ్ జాతర మజీర్ హాట్ సందర్భంగా పట్టణ కేంద్రంలోని లంబాడీల ఐక్య వేదిక కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.జాతి సాధువులు, సంతులు,బావోజీలు,భగత్‌ల చేతుల మీదుగా మహాభోగ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐఆర్టీఎస్ రిటైర్డ్ అధికారి కస్నా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై,జాతికి చెందిన ఆరు గురు గురువులు మరియు సప్త భవానీ మాతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో లైవ్ అడ్వకేట్ విభాగ కార్యదర్శి



హరి నాయక్,బీజేపీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్,బావోజీ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సీతారామ్ బానోతు,డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్,జిల్లా అధ్యక్షులు రాజునాయక్ ఆంగోత్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ భోడ,వస్య నాయక్,రంజా హర్యానత్, బాసు నాయక్,నరేష్ నాయక్,మోహన్ నాయక్ గూగులోత్,దేవేందర్ నాయక్, భూక్యా గోపి నాయక్,రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి.. ప్రాణాలను కాపాడుకోవాలి

**నర్సింహులపేట,ఏప్రిల్15(ప్రజా జ్యోతి):**
ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు.బుధవారం విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్య పరచారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది అని తయారు చేసిన స్టిక్కర్లు వాహనాలకు అంటించారు.హెల్మెంట్ ధరించడం వల్ల ప్రమాదాల బారి నుంచి రక్షణ కలుగుతుందన్నారు.హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉపయోగాలను వాహనదారులకు వివరించారు.ఈ కార్యక్రమం లో స్థానిక పోలీసులు,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,సిఆర్పిలు శేషు కుమార్,తదితరులు ఉన్నారు.



# మునజ్జ మారియకు సన్మానించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 15:**
నారాయణఖేడ్ పట్టణంలోని టీజీఎంఆర్జేసీ బాలికల జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ బైపీసీ విభాగంలో చదువుతున్న మునజ్జ మారియ 1000లో 984 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.బుధవారం మునజ్జ మారియను పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకొని క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా విద్యార్థుల విజయానికి ముఖ్య కారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షారుక్ ఖాన్, మహేష్ చౌహన్, మునజ్జ మారియ తండ్రి అబ్దుల్ నబి, రమేష్ చౌహాన్, ముదస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### శోభయాత్రను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎన్నో సేవలు చేశారని, దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు కృషిచేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. భారత రాజ్యాంగం గొప్పదని యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.అనంతరం వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకొని రాజ్యాంగ విలువలను ఆచరణలు పెట్టాలని, సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ శోభయాత్ర హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకొని గొల్ల కేరి , శాస్త్రి రోడ్డు, బస్టాండు, సుభాష్ రోడ్డు గాంధీ చౌక్ మీదుగా శోభయాత్ర లో యువకులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శోభయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అరుణ్, మనీ, లాజర్, నితిన్, దిలీప్, నరేష్, శశి, సాయి, వినోద్, అర్జున్, మోహిన్, జీవన్, నరసింహ, సుధాకర్, సిద్దు, జమీర్, ఉస్మాన్, సాజన్, కదిరి తదితరులు పాల్గొన్నారు.